క్లుప్తంగా

కొంగాలలో వైద్యశిబిరం



వాజేడు: మండల పరిధిలోని కొంగాల గ్రామంలో మంగళవారం మండల వైద్యుడు మహేందర్, మధుకర్‌లు వైద్య శిబిరం నిర్వహించారు. రోగులను పరీక్షించి మందులను అందజేశారు. కార్యక్రమంలో కోటిరెడ్డి, చాయాదేవి, చిన్న వెంకటేశ్వర్లు, ఆశవర్కర్లు ఉన్నారు.

పశువైద్య శిబిరం



చిట్యాల: మండలంలోని చింటకుంట రామయ్య గ్రామంలో మంగళవారం పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో పశువులకు గర్భకోశ వ్యాధి నివారణ వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరాన్ని సర్పంచ్ ముకిరాల మధు వంశీకృష్ణ ప్రారంభించి మాట్లాడారు. పశువుల లో వచ్చే వ్యాధులపై యాజమానులు అప్రమత్తంగా ఉండాలని వెంటనే వ్యాక్సిన్ వేయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల పశు వైద్యాధికారులు, గోపాలమిత్ర పాల్గొన్నారు.

ప్లేట్ల పంపిణీ



టేకుమట్ల: మండలంలోని సుబ్బక్కపల్లి గ్రామానికి చెందిన ఆనందపు రాజేందర్–లావణ్య దంపతులు కూతురు దివంగత అక్షర ఐదవ జయంతి సందర్భంగా మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాల, అంగన్‌వాడీ కేంద్రంలోని విద్యార్థులకు ప్లేట్లను పంపిణీ చేశారు. దీంతో దాతలకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు వీరేశం కృతజ్ఞతలు తెలిపారు.

నియామకం



మల్హర్: సమచార హక్కు చట్టం రక్షణ వేదిక మండల అధ్యక్షుడిగా మండల కేంద్రం తాడిచర్ల గ్రామానికి చెందిన చింతపల్లి కుమార్‌యాదవ్ నియమితులయ్యారు. ఈమేరకు స.హ చట్టం రక్షణ వేదిక జిల్లా అధ్యక్షుడు చర్లపల్లి వెంకటేశ్వర్లుగౌడ్ మంగళవారం నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా కుమార్‌యాదవ్ మాట్లాడుతూ.. తన నియామకానికి సహకరించిన జిల్లా అధ్యక్షుడు వెంకటేశ్వర్లు, కార్యవర్గ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు మండల యుగందర్, కార్యవర్గ సభ్యుడు పోచయ్య, రాజు, వేణు, రాజయ్య, లక్ష్మణ్ పాల్గొన్నారు.

పరామర్శ



టేకుమట్ల: మండల కేంద్రానికి చెందిన మచ్చ సరిత అనారోగ్యంతో మంగళవారం మృతి చెందింది. దీంతో బాధిత కుటుంబ సభ్యులను ఎంపీటీల ఫోరం అధ్యక్షుడు సంగి రవి పరామర్శించారు. బీఆర్‌ఎస్ నాయకులు నిమ్మల స్వామి, మొగిళి, తదితరులు ఉన్నారు.

విద్యుదాఘాతంతో దుక్కిటెద్దు మృతి



వెంకటాపురం(ఎం): విద్యుదాఘాతంతో దుక్కిటెద్దు మృతి చెందిన సంఘటన మండలంలోని నర్సాపూర్ గ్రామంలో చోటు చేసుకుంది. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామంలోని అటికె రవికి చెందిన దుక్కిటెద్దు గ్రామ శివారులో గడ్డి మేస్తుండగా, పక్కనే ఉన్న ట్రాన్స్‌ఫార్మర్ వద్ద వేలాడుతున్న విద్యుత్ వైర్లు తగిలి షాక్ గురై అక్కడికక్కడే మృతిచెందింది. ఎద్దు విలువ సుమారు రూ.60 వేలు ఉంటుందని, ట్రాన్స్‌ఫార్మర్ వద్ద చుట్టూ కంచె ఎర్పాటు చేయకపోవడంతో ప్రమాదం చోటు చేసుకుందని బాధితుడు ఆవేదన వ్యక్తం చేశారు. సంఘటన స్థలాన్ని నర్సాపూర్ పశు వైద్యాధికారిణి సుధారాణి పరిశీలించి బాధితుని దగ్గర వివరాలు అడిగి తెలుసుకున్నారు.



వెంకటాపురం(కె): దరఖాస్తులు స్వీకరిస్తున్న అధికారులు



ఏటూరునాగారం: దరఖాస్తులను అందజేస్తున్న మహిళలు



మంగపేట: బోరునర్సాపురంలో..

కొనసాగుతున్న 'ప్రజాపాలన'

ఏటూరునాగారం: ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ప్రజాపాలన కార్యక్రమానికి ఏటూరునాగారం మండల వ్యాప్తంగా ప్రజలు పోటెత్తారు. మంగళవారం మండల కేంద్రంలోని జెడ్పీహెచ్‌ఎస్‌లో ప్రజాపాలనతో భాగంగా ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆరు గ్యారంటీల పథకానికి దరఖాస్తులను స్వీకరించారు. పాఠశాల మైదానంలో 28 కౌంటర్లను అధికారులు ఏర్పాటు చేశారు. మొదటి రోజులో భాగంగా 2824 దరఖాస్తులు వచ్చినట్లు అధికారులు తెలిపారు. అలాగే మిగతా గ్రామాల్లో 472 దరఖాస్తులు వచ్చాయి. కాగా తహసీల్దార్ సృజన్, ఎంపీడీఓ కుమార్, ఆర్‌ఐ శ్రీనివాస్, సర్పంచ్ ఈసం రామ్మూర్తి, పంచాయతీ కార్యదర్శి రమాదేవి, ఏఓ వేణుగోపాల్ ఆధ్వర్యంలో దరఖాస్తులను పరిశీలించారు. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన కౌంటర్లలో రెవెన్యూ సిబ్బంది, ప్రభుత్వ టీచర్లు, అంగన్‌వాడీ టీచర్లు, జీపీ సిబ్బంది పాల్గొని దరఖాస్తులను స్వీకరించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎస్సై గుర్రం కృష్ణప్రసాద్ ఆధ్వర్యంలో సీఆర్‌పీఎఫ్, సివిల్ సిబ్బంది బందోబస్తు నిర్వహించారు. అలాగే వైద్య సిబ్బంది సైతం అందుబాటులో ఉన్నారు. ఆరు గ్యారటీలను పొందటానికి అర్హులైన లబ్ధిదారులు ఏటూరునాగారం మరో రెండు రోజులు జరిగే ప్రజాపాలనలో దరఖాస్తులను అందజేయాలని జెడ్పీ కోఆప్షన్ సభ్యురాలు వలియాబీ అన్నారు. ప్రజాపాలనకు ఆమె హాజరై దరఖాస్తులను స్వీకరించారు. ప్రజాపాలనతో దరఖాస్తు చేసుకునేందుకు వచ్చిన ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా కాంగ్రెస్ పార్టీ బ్లాక్ అధ్యక్షుడు, నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఇర్సవడ్ల వెంకన్న, మండల అధ్యక్షుడు రఘు, తదితర నాయకులు అక్కడ చేరుకొని ప్రజలకు దరఖాస్తులను పూర్తి చేసి కౌంటర్లలో అందింప చేశారు.

వాజేడు: మండల పరిధిలోని నాగారం, కొంగాల, పేరూరు, అయ్యవారిపేట గ్రామ పంచాయతీల్లో ప్రజాపాలన కార్యక్రమాలను మండల ప్రత్యేకాధికారి సర్ధార్‌సింగ్, తహసీల్దార్ శ్రీనివాస్, ఎంపీఓ శ్రీకాంత్ నాయుడు, ఎంపీడీఓ విజయల ఆధ్వర్యంలో నిర్వహించారు. దరఖాస్తులను చేసుకున్న ప్రజలకు అధికారులు రసీదులను అందజేశారు.

వెంకటాపురం(కె): తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశ పెట్టిన ప్రజాపాలన గ్రామసభలు మంగళవారం ఎదిర, పాత్రాపురం, రామచంద్రాపురం పంచాయతీల్లో గ్రామసభలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ అద్దూరి బాబు, తహసీల్దార్ సమ్మయ్య, ఎంపీఓ హనుమంతరావు, వ్యవసాయ అధికారి నర్సింహారావు ఉన్నారు.

మంగపేట: ప్రజాపాలన గ్రామసభల కార్యక్రమం మండలంలోని నర్సింహాసాగర్, బోరునర్సాపురం, కమలాపురం, చేరుపల్లి గ్రామాల్లో కొనసాగింది. నర్సింహాసాగర్‌లో 619, బోరునర్సాపురంలో 500, కమలాపురం 548, చెరుపల్లిలో 548 మంది నుంచి ఆరుగ్యారంటీ పథకాల మంజూరీ కోసం దరఖాస్తులను చేసుకున్నారు. అదే విధంగా రేషన్ కార్డులు, ఫించన్లు ఇతర పథకాల మంజూరు కోసం నాలుగు గ్రామాల్లో 372 మంది నుంచి దరఖాస్తులు వచ్చినట్లు మండల స్పెషలాఫీసర్ తుల రవి తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ వీరస్వామి, ఎంపీడీఓ శ్రీధర్, డిప్యూటీ తహసీల్దార్ మల్లేశ్వర్‌రావు, ఆర్‌ఐ కుమారస్వామి, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. ఈ కార్యక్రమం సజావుగా సాగేందుకు ఎస్సై గోదారి రవికుమార్ ఆధ్వర్యంలో సివిల్, సీఆర్పీ పోలీసులు ప్రత్యేక బందోబస్తు నిర్వహించారు.



వాజేడు: కొంగాలలో దరఖాస్తు చేసేందుకు వచ్చిన ప్రజలు

వెంకటాపురం(ఎం): మండలంలో జరుగుతున్న ప్రజాపాలన దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమంలో భాగంగా మంగళవారం 2492 దరఖాస్తులు స్వీకరించినట్లు మండల స్పెషల్ ఆఫీసర్ పిల్లి శ్రీపతి తెలిపారు. రామాంజాపూర్‌లో 588, లక్ష్మీదేవిపేటలో 485, నల్లగుంటలో 865, బుర్గుపేటలో 554 దరఖాస్తులు స్వీకరించినట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ శ్రీనివాస్, తహసీల్దార్ శివకుమార్, సర్పంచ్‌లు తుమ్మేటి రాజిరెడ్డి, గట్టు కుమారస్వామి, మండల సుచరిత శ్రీధర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



వాజేడులో..



వెంకటాపురం(ఎం): దరఖాస్తులు స్వీకరిస్తున్న ఎంపీడీఓ శ్రీనివాస్



ఏటూరునాగారం: సహాయ కేంద్రం, జనరల్ కౌంటర్ల వద్ద ప్రజల రద్దీ



దరఖాస్తును స్వీకరిస్తున్న జెడ్పీ కోఆప్షన్ సభ్యురాలు వలియాబీ

గ్యాస్ ఈ-కేవైసీ కోసం ఇబ్బందులు



ఈ కేవైసీ కోసం వచ్చిన వినియోగదారులు

వెంకటాపురం(కె): మండలంలోని 18 పంచాయతీల్లోని వినియోగదారులు గ్యాస్ ఏజెన్సీల వద్ద ఈ కేవైసీ చేయించుకునేందుకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ప్రభుత్వం గ్యాస్ వినియోగదారులు తప్పనిసరిగా ఈకేవైసీ చేయించుకోవాలని నిబంధన పెట్టడంతో వినియోగదారులు గ్యాస్ ఏజెన్సీల వద్ద బారులుదీరుతున్నారు.

చట్టాన్ని ఉపసంహరించుకోవాలి

కాటారం: రోడ్డు ప్రమాదాల నివారణకు కేంద్ర ప్రభుత్వం తెచ్చిన కఠిన చట్టాన్ని వెంటనే ఉపసంహరించు కోవాలని ప్రజాసంఘాల జిల్లా నాయకుడు పీక కిరణ్ డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో కిరణ్ మాట్లాడారు. కొత్త చట్టం ప్రకారం ప్రమాదాలు జరిగితే డ్రైవర్లకు పదేళ్ల జైలు శిక్ష, రూ.ఏడు లక్షల జరిమానా విధిస్తూ తీసుకున్న నిర్ణయం మోటార్ రంగ కార్మికులకు గుదిబండగా మారే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. మోటార్ రంగ కార్మికులకు వచ్చే జీతాలతో వారి కుటుంబాలను పోషించడమే కష్టంగా మారిందన్నారు. కొత్త చట్టంతో డ్రైవర్లు రోడ్డున పడుతారని ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వం చట్టాన్ని వెంటనే వెనిక్కి తీసుకోవాలని పేర్కొన్నారు. కొత్త చట్టంను నిరసిస్తూ ట్రక్కు, లారీలు సమ్మెకు దిగబోతున్నాయని దీంతో ప్రజలు ఇబ్బందులు పడుతారని తెలిపారు. ప్రభుత్వం వెంటనే స్పందించి సమ్మెను విరమింపజేసేలా చర్చలు జరపాలని అన్నారు.

నేడు మండల సర్వసభ్య సమావేశం

మల్హర్: తాడిచర్ల ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీపీ మల్లర్‌రావు అధ్యక్షతన నేడు(బుధవారం) ఉదయం 11 గంటలకు మండల సర్వసభ్య సమావేశం నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ నరసింహామూర్తి మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సమావేశానికి ఎంపీటీసీలు, సర్పంచ్, వివిధశాఖ అధికారులు సకాలంలో హాజరై విజయవంతం చేయాలని కోరారు.

'భగీరథ' నీరు కలుషితం

మంగపేట: మండలంలో చాలా చోట్ల మిషన్ భగీరథ పైపులైన్‌ల లీకేజీతో నీరు కలుషితమవుతోంది. కమలాపురం వాటర్ గ్రిడ్ నుంచి గ్రామాలకు సరఫరా అయ్యే మెయిన్ పైప్‌లైన్‌కు మంగపేట, తిమ్మంపేట, మల్లూరు, కొత్తమల్లూరు, చుంచుపల్లి తదితర గ్రామాల్లో పలు చోట్ల లీకేజీ ఏర్పడి నెలలు గడుస్తున్నా అధికారులు మర్మతులు చేపట్టకుండా వదిలేశారు. దీంతో లీకేజీ ద్వారా బయటకు వచ్చే నీరు నిలిచి మురుగు గుంటలుగా మారాయి. సరఫరా నిలిచి పోయే దశలో మురుగు నీరు పైప్‌లైన్‌లోకి వెళ్తుండటంతో తాగునీరు కలుషితం అవుతోంది. కలుషిత నీటిని తాగిన ప్రజలు వ్యాధుల బారిన పడుతున్నారు. విషయంపై కలెక్టర్ ప్రత్యేక చొరవ చూపి మిషన్ భగీరథ తాగునీటి సరఫరాపై నిర్లక్ష్యంగా వ్యవహరించే అధికారులపై చర్యలు తీసుకుని లీకేజీలకు మరమ్మతులు చేపట్టే విధంగా చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు కోరుతున్నారు.



కొత్తమల్లూరు వద్ద గుంటల్లో నిలిచిన లీకేజీ నీరు

అయోధ్య రాముడి అక్షింతల పంపిణీ

వెంకటాపురం(కె): మండలానికి అయోధ్య నుంచి వచ్చిన శ్రీరాముడి అక్షింతలను మంగళవారం వెంకటాపురం భక్తమండలి ఆధ్వర్యంలో పంపిణీ కార్యక్రమం చేపట్టారు. మండల కేంద్రంలోని శివాపురం, జక్కులవారివీధి, టవర్ సెంటర్‌లలో ఇంటింటికీ వెళ్లి గ్రామస్తులకు అక్షింతలను అందజేశారు. ఈ కార్యక్రమంలో జల్లిగంపల లక్ష్మిపతి, కేప మాధవి, జెజ్జరి నారాయణమ్మ, కేప నర్సింహారావు, రాణి తదితరులు ఉన్నారు.

వాజేడు: అయోధ్య నుంచి వచ్చిన రాముడి అక్షింతలను మంగళవారం మండల పరిధిలోని పేరూరు, పెద్దగొల్లగూడెం గ్రామాల్లో ఇంటింటికీ పంపిణీ చేశారు. రామాలయాల్లో పూజలు చేసిన అనంతరం ఊరేగింపుగా తీసుకువెళ్లి స్వామి వారి అక్షింతలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

వెంకటాపురం(ఎం): మండలంలోని పాలంపేట, ఎల్లారెడ్డిపల్లె గ్రామంలో శ్రీరామ జన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్టు నుంచి వచ్చిన అక్షింతలతో మంగళవారం ఆయా గ్రామాల్లో శోభాయాత్ర నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాలంపేట సర్పంచ్ డోలి రజిత శ్రీనివాస్, మాజీ సర్పంచ్ ఆకిరెడ్డి రాంమోహన్‌రావు, ఎల్లారెడ్డిపల్లెలో గ్రామ పెద్దలు బేతి సతీష్, చింతిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, రాజయ్య, కొటయ్య, శివుడు, శ్రీను, వంశీ పాల్గొన్నారు.



వాజేడు: పెద్దగొల్లగూడెంలో అక్షింతలను ఊరేగింపుగా తీసుకువస్తున్న భక్తులు



వెంకటాపురం(కె): అక్షింతలతో గ్రామస్తులు



వాజేడు: పేరూరులో..



వెంకటాపురం(ఎం): ఎల్లారెడ్డిపల్లెలో..

ఆరోగ్య మహిళ కేంద్రంలో వైద్య పరీక్షలు



పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యాధికారి భవ్యశ్రీ

వెంకటాపురం(కె): మండల పరిధిలోని ఎదిర ఆరోగ్య మహిళ కేంద్రంలో మహిళలకు వైద్య పరీక్షలను ఎదిర వైద్యాధికారి భవ్యశ్రీ ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా 89 మంది మహిళలకు వైద్య పరీక్షలను నిర్వహించి మందులను అందజేశారు. 28 మంది వద్ద నుంచి రక్త నమూనాలను సేకరించారు. సేకరించిన రక్త నమూనాలను పరీక్షలకు ములుగు ఏరియా వైద్యశాలకు పంపించినట్లు వైద్యాధికారి తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది తదితరులు ఉన్నారు.

ప్రభుత్వ పథకాలపై అవగాహన



మొగుళ్లపల్లి: అవగాహన కల్పిస్తున్న అధికారులు



మహదేవపూర్‌లో..

మొగుళ్లపల్లి: వికసిత భారత్ సంకల్ప్ యాత్రలో భాగంగా మండలంలోని ముల్కలపల్లి, పిడిసిల్ల గ్రామాల్లో మంగళవారం డిజిటల్ వీడియో ద్వారా కేంద్ర ప్రభుత్వ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్‌బీఐ బ్యాంక్ మేనేజర్ ధర్మారాజు మాట్లాడుతూ.. ఎస్‌బీఐ బ్యాంకు ద్వారా సబ్సిడీతో లోన్స్ అందజేస్తున్నామన్నారు. కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు ప్రజలకు చేరవాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు చదువు అన్నారెడ్డి, నైన కంటి ప్రభాకర్‌రెడ్డి, ఎంపీటీసీలు దండ వెంకటేశ్వర్‌రావు, వైద్యసిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు, అంగన్‌వాడీ సిబ్బంది గ్రామస్తులు పాల్గొన్నారు.

మహదేవపూర్: మండల కేంద్రంలో మంగళవారం గ్రామ పంచాయతీ కార్యలయం ఆవరణలో యూనియన్ బ్యాంక్ ఆధ్వర్యంలో మోదీ ప్రభుత్వ హామీ నూతన సంవత్సర క్యాలెండర్‌ను సర్పంచ్ శ్రీపతి బాపు, బ్యాంక్ అధికారులు ఆవిష్కరించారు. కేంద్ర ప్రభుత్వ పథకాలను ఈ క్యాలెండర్ తెలియజేయడం జరుగుతోందని తెలిపారు.

బియ్యం అందజేత

టేకుమట్ల: మండలంలోని రామకిష్టాపూర్(టీ) గ్రామంలో నిరుపేద కుటుంబానికి చెందిన పాలవేని సుజాతకు మండల కేంద్రంలోని పోలీస్‌స్టేషన్‌లో హెడ్ కానిస్టేబుల్‌గా విధులు నిర్వర్తిస్తున్న కొయ్యడ చంద్రశేఖర్‌గౌడ్ మంగళవారం 25కిలోల బియ్యాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రామకిష్టాపూర్(టి)లో కొనసాగుతున్న ప్రజాపాలన కార్యక్రమానికి దరఖాస్తు చేసుకునేందుకు వచ్చిన ఆమె దీన స్థితిని చూసి బియ్యం అందజేసినట్లు తెలిపారు. ఆయన వెంట గ్రామస్తులు రంజిత్, సంతు, ప్రభాకర్ ఉన్నారు.

విద్యార్థులకు అండగా డీఎన్‌ఆర్ ట్రస్టు

ములుగు రూరల్: నిరుపేద విద్యార్థులకు అండగా డీఎన్‌ఆర్ ట్రస్టు నిలుస్తుందని ట్రస్టు అధ్యక్షుడు దొడ్డ ప్రతాప్‌రెడ్డి అన్నారు. ఈ మేరకు మంగళవారం అబ్బాపురం గ్రామానికి చెందిన కలువల యువరాజు ఐఐటీ భువనేశ్వర్‌లో సివిల్ ఇంజనీరింగ్ చదువుతున్న విద్యార్థికి లాప్‌టాప్ బహూకరించారు. ఈ సందర్భంగా ట్రస్టు వ్యవస్థాపక అధ్యక్షుడు మాట్లాడుతూ.. నియోజకవర్గంలో ప్రతిభవంతులైన విద్యార్థులకు ట్రస్టు ఆధ్వర్యంలో ఎల్లావేళ అండగా ఉంటామని అన్నారు. సర్పంచ్ గండి కల్పన కుమార్, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు గుండా భాస్కర్, సైకం శ్రీనివాస్‌రెడ్డి, భద్రయ్య, చంద్రమౌళి, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.



ల్యాప్ టాప్ అందిస్తున్న ప్రతాప్‌రెడ్డి

కమ్ముకున్న పొగమంచు



కురుస్తున్న మంచు

వాజేడు: మండలంలో మంగళవారం పొగమంచు కమ్ముకుంది. తెల్లవారుజాము నుంచి ఉదయం తొమ్మిది గంటల వరకు మంచు పరుచుకొని ఉంది. చిరు జల్లులు పడినట్లుగా మంచుపడింది.